# సాక్షి
## శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం । 3 । ఆగస్టు । 2023






**సోమశిలలో 24.25 టీఎంసీలు**

చేజర్ల (సోమశిల): సోమశిల జలాశయంలో బుధవారానికి 24.25 టీఎంసీల నీరు నిల్వ ఉంది. 771 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది.



**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్లు (10గ్రాములు) | రూ.61,340 |
| 22 క్యారెట్ల ఆర్నమెంట్ (1 గ్రా) | రూ.5,508 |
| మూడు శాతం జీఎస్టీతో | రూ.5,673 |
| నవర (8గ్రా) | రూ.45,384 |

గరిష్టం/కనిష్టం
36.3 /29.1

**వాతావరణం**

వాతావరణంలో తేమ 49 శాతంగా ఉంది. జిల్లావ్యాప్తంగా పొడి వాతావరణం గురువారం ఉంటుందని అధికారులు తెలిపారు.

# సూటిగా.. స్మార్టుగా..

## డిజిటల్ బోధన వైపు అడుగులు



- 448 ప్రభుత్వ పాఠశాలల ఎంపిక
- 1324 ఐఎఫ్పీలు, 428 స్మార్టు టీవీల అవసరం
- తొలి విడతలో 605.. 365 మేర రాక
- ఇప్పటికే 6500 మంది ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు ఉత్తమ విద్యనందించడమే లక్ష్యంగా ప్రభుత్వం మరిన్ని అడుగులేస్తోంది. నాడు – నేడు, ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ఈ సిలబస్ అమలు, హైస్కూల్ ప్లస్‌ల ఏర్పాటు, విద్యా కానుక, తదితరాలను పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రభుత్వం తాజాగా డిజిటల్ బోధన వైపు దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రాథమిక పాఠశాలల్లో స్మార్టు టీవీలు.. అప్పర్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్పీలు)ను ఏర్పాటు చేయనున్నారు.



డిజిటల్ బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ (ఫైల్)

నెల్లూరు(టౌన్): ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోతున్నాయి. కార్పొరేట్ పాఠశాలల్లో సైతం లేని విధంగా వినూత్న పద్ధతిలో విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో బోధించేందుకు చర్యలు ప్రారంభించారు. సర్కారీ బడుల్లో డిజిటల్ హంగులను సమకూర్చి అంతర్జాతీయ ప్రమాణాలను కల్పించేందుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఐఎఫ్పీ, స్మార్టు టీవీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు సరికొత్త బోధనను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**జిల్లాలో ఇదీ తీరు..**

డిజిటల్ బోధనకు జిల్లా వ్యాప్తంగా 448 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. ఇక్కడ 1324 ఐఎఫ్పీలు, 428 స్మార్టు టీవీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటిలో



ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్పీ)కు ఇరువైపులా ఏర్పాటు చేసిన గ్రీన్‌చాక్ బోర్డులు

605 ఐఎఫ్పీలు రాగా, 175ను బిగించారు. అదే విధంగా 365 స్మార్టు టీవీలు రాగా, 165ను ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేశారు.

**సులభంగా బోధన**

డిజిటల్ బోధన విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఉంటుందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు స్మార్టు టీవీలు.. మూడు నుంచి పదో తరగతి వరకు స్మార్టు టీవీలు, ఐఎఫ్పీల ద్వారా బోధించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను ఉచితంగా అందజేసి అత్యాధునిక బోధనను అందిస్తున్నారు.

**అర్థమయ్యే రీతిలో..**

ఐఎఫ్పీలు, స్మార్టు టీవీలను ఇంటర్నెట్‌తో అనుసంధానించనున్నారు. ఐఎఫ్పీలకు ఇరువైపులా గ్రీన్ చాక్‌బోర్డులను ఏర్పాటు చేసి.. యూట్యూబ్‌ను కనెక్ట్ చేసి పాఠాలు బోధించనున్నారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సులభంగా నేర్పించొచ్చు. పాఠాలకు సంబంధించిన స్లయిడ్లను ఏర్పాటు చేసి వాటిని డిస్‌ప్లే చేస్తూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పనున్నారు. ఉపాధ్యాయులు బోధించిన అనంతరం విద్యార్థులతో మళ్లీ ఆ పాఠాన్ని చెప్పించే అవకాశం ఉంటుంది. ఈ తరహా బోధనను విద్యార్థులు ఫైల్ రూపంలో ట్యాబ్‌లో సేవ్ చేసుకోవచ్చు. ఈ విధానం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడి ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉంటుంది.

**ఉపాధ్యాయులకు శిక్షణ**

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన కోసం 6500 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. తొలి విడతలో ఎంపికైన పాఠశాలల్లో ఐఎఫ్పీలు, స్మార్టు టీవీల ఏర్పాటు పూర్తయిన అనంతరం డిజిటల్ విధానంలో బోధించనున్నారు.

> **బోధన అర్థవంతంగా ఉంటుంది**
>
> డిజిటల్ బోధన విద్యార్థులకు అర్థవంతంగా, సులభతరంగా ఉంటుంది. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానంతో భవిష్యత్తులో మంచి ఫలితాలొస్తాయి. డిజిటల్ బోధన ద్వారా విద్యార్థులు శ్రద్ధగా పాఠాలు వినడంతో పాటు మరిన్ని నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతారు.
>
> – కేవీఆర్ మూర్తి, నోడల్ అధికారి

## హోంశాఖ పరిధిలోనే కొనసాగించాలని వినతి



మంత్రి కాకాణికి వినతిపత్రమిస్తున్న మహిళా సంరక్షకులు

నెల్లూరు(క్రైమ్): హోం శాఖ పరిధిలోనే తమను కొనసాగించాలని మహిళా సంరక్షకులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి వినతిపత్రాన్ని నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సంరక్షకుల అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షాహినా మాట్లాడారు. మహిళా సంరక్షకులను హోంశాఖలోనే కొనసాగించడంతో పాటు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు. అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటకుమారి, కోశాధికారి షకీనా, ఈసీ మెంబర్ రహమతున్నీసా, మహిళా పోలీసులు సునీత, లలితాస్వాతి, నాగలక్ష్మి, సుజన, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు సీఐల బదిలీ

నెల్లూరు(క్రైమ్): జిల్లాలో పనిచేస్తున్న పలువురు సీఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులను గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు బుధవారం జారీ చేశారు. దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ సీతారామయ్యను రేంజ్ వీఆర్‌కు.. అక్కడున్న సుబ్బారావును దర్గామిట్ట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. కృష్ణపట్నం పోర్టు సీఐ వేమారెడ్డిని రేంజ్ వీఆర్‌కు.. అక్కడున్న వెంకటరెడ్డి కృష్ణపట్నం పోర్టు సర్కిల్‌కు బదిలీ అయ్యారు. రేంజ్ వీఆర్‌లో ఉన్న వేణును ఆత్మకూరు సీఐగా నియమించారు. బదిలీ అయిన వారు వెంటనే ఆయా ప్రాంతాల్లో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు.

## న్యూస్‌రీల్

### 90.71 శాతం మందికి పింఛన్లు



గొల్లకందుకూరులో రమణమ్మకు పింఛన్‌ను అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి

నెల్లూరు (పొగతోట): వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోంది. రెండో రోజు బుధవారం 90.71 శాతం మంది లబ్ధిదారులకు నగదును పంపిణీ చేశారు. 3,03,501 మందికి గానూ 2,75,319 మందికి అందజేశారు. ప్రక్రియ ఈ నెల ఐదు వరకు కొనసాగనుంది.

### ఆరోగ్యశ్రీ కేసులను పెంచండి



మాట్లాడుతున్న పెంచలయ్య

నెల్లూరు(బారకాసు): ప్రభుత్వాస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కేసుల సంఖ్యను పెంచేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య పేర్కొన్నారు. నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో గల తన చాంబర్‌లో డీసీహెచ్‌ఎస్ రమేష్‌నాథ్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ చంద్రశేఖర్‌తో బుధవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో డీఎంహెచ్‌ఓ మాట్లాడారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాల.. కావలి, కందుకూరులోని ఏరియా ఆస్పత్రులు, సీహెచ్‌సీల్లో శస్త్రచికిత్స కేసులు అధికంగా జరిగేలా చూడాలని సూచించారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వాస్పత్రులు, సీహెచ్‌సీల్లో శస్త్రచికిత్సలను నిర్వహించాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద వచ్చే అన్ని శస్త్ర చికిత్స కేసులను చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

### పొగాకు కొనుగోళ్లు @ రూ.4.08 కోట్లు



ఆత్మకూరు రూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో వివిధ గ్రామాల రైతుల నుంచి రూ.4,08,75,436 విలువైన పొగాకును బుధవారం కొనుగోలు చేశామని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. 1342 బేళ్లను వేలానికి రైతులు తీసుకురాగా, 1283 బేళ్లను 15 కంపెనీల ప్రతినిధులు కొనుగోలు చేశారని చెప్పారు. వివిధ కారణాలతో 59 బేళ్లను తిరస్కరించామన్నారు. 1,58,624 కిలోల పొగాకును కొనుగోలు చేశారని తెలిపారు. కిలో పొగాకుకు అత్యధిక ధర రూ.270, అత్యల్ప ధర రూ.150, సగటు ధర రూ.257.69గా నమోదైందని చెప్పారు.

### ఐటీఐ రెండో విడత కౌన్సెలింగ్ రేపు

నెల్లూరు (టౌన్): ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో వివిధ కోర్సుల్లో చేరేందుకు సంబంధించిన రెండో విడత కౌన్సెలింగ్‌ను వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర ఐటీఐలో శుక్రవారం నిర్వహించనున్నామని ప్రిన్సిపల్ శ్రీధర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 175 వరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు.. 176 నుంచి 349 వరకు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు వరకు కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల ఫోన్లకు మెసేజ్‌ను పంపామన్నారు.

### రిటర్నింగ్ అధికారుల నియామకం

నెల్లూరు(దర్గామిట్ట): నియోజకవర్గాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులను నియమిస్తూ నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం విడుదల చేసింది. కందుకూరుకు సబ్ కలెక్టర్.. కోవూరుకు తెలుగుగంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్.. సర్వేపల్లికి తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్.. నెల్లూరు సిటీకి కమిషనర్.. నెల్లూరు రూరల్, ఆత్మకూరు, గూడూరు, సూళ్లూరుపేట, కావలి నియోజకవర్గాలకు అక్కడి ఆర్డీఓలు, వెంకటగిరికి గాలేరు నగరి సృజల స్రవంతి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్.. ఉదయగిరికి సోమశిల ప్రాజెక్ట్ భూసేకరణ విభాగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను రిటర్నింగ్ అధికారులుగా నియమించారు .

# ఫిర్ మిలేంగే..



స్వర్ణాల తీరంలో కోలాహలం

- ముగిసిన రొట్టెల పండగ
- ఐదో రోజూ కొనసాగిన రద్దీ
- లక్షలాది మంది భక్తుల రాక
- పక్కా ప్రణాళికతో కార్యక్రమం విజయవంతం

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: మతసామరస్యానికి వేదికగా నిలిచే రొట్టెల పండగ బుధవారంతో ముగిసింది. తమ కోర్కెలు నెరవేరాలని కాంక్షిస్తూ స్వర్ణాల చెరువులో భక్తులు రొట్టెలు పట్టుకున్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వేడుకకు రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు బారాషహీద్ దర్గాకు తరలివచ్చారు. వివాహ.. ఉద్యోగ.. పదోన్నతి.. ధన.. ఆరోగ్య.. వ్యాపార.. గృహ రొట్టెలను దక్కించుకునేందుకు భక్తులు ఈ ఏడాది పోటీపడ్డారు.

**కోలాహలం**

బారాషహీద్ దర్గాలో ఐదో రోజూ బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. భారీగా తరలివచ్చిన వారితో స్వర్ణాల తీరం కోలాహలంగా మారింది. దర్గాలోని బారాషహీదుల సమాధులను దర్శించుకొని ప్రార్థనలు చేశారు.

**అధికారుల సమన్వయం భేష్**

రొట్టెల పండగ సందర్భంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసింది. కలెక్టర్ హరినారాయణన్, జేసీ కూర్మనాథ్, కమిషనర్ వికాస్ మర్మత్, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి పక్కా ప్రణాళికతో అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని భక్తులకు ఎలాంటి ఇక్కట్లు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

**విజయవంతానికి ప్రజాప్రతినిధుల కృషి**

రొట్టెల పండగ సందర్భంగా భక్తులకు వసతులను కల్పించడంలో.. కార్యక్రమం విజయవంతంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పండగను విజయవంతం చేశారు.



రొట్టెల కోసం ఎగబడుతున్న భక్తులు

## అందరి భాగస్వామ్యంతో విజయవంతం



రొట్టెల పండగ కమిటీ చైర్మన్ ఇస్మాయిల్ ఖాదరిని సత్కరిస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు(బృందావనం): రొట్టెల పండగ ప్రతిష్ట దేశవ్యాప్తంగా మరింత విస్తరించిందని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రొట్టెల పండగ ముగింపు సందర్భంగా దర్గా ప్రాంగణంలోని బోట్ క్లబ్ ఆవరణలో బుధవారం నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. గతంలో జరిగిన లోటుపాట్లను తెలుసుకొని.. అధికార యంత్రాంగంతో సమీక్ష సమావేశాలను నిర్వహించామని చెప్పారు. పక్కా ప్రణాళికతో అందరి సమష్టి కృషితో రొట్టెల పండగను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులను అభినందించారు. అనంతరం జేసీ కూర్మనాథ్ మాట్లాడారు. ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ హరినారాయణన్ సహకారంతో పండగను విజయవంతం చేయగలిగామని తెలిపారు. పండగను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన వారిని ఎంపీ సత్కరించారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ వికాస్ మర్మత్, ఏఎస్పీ హిమవతి, రొట్టెల పండగ కమిటీ చైర్మన్ ఇస్మాయిల్ ఖాదరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం



బాలింతకు కిట్‌ను అందజేస్తున్న కూర్మనాథ్

- జేసీ కూర్మనాథ్
- వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

నెల్లూరు (దర్గామిట్ట): ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యమని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పేర్కొన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణకు సంబంధించిన టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జేసీ బుధవారం ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమం ద్వారా జిల్లాలోని 2934 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వారి ఇంటి వద్దే అందజేయనున్నారని వివరించారు. జిల్లాలో 27,936 మంది గర్భిణులు, బాలింతలు.. 71609 మంది పిల్లలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. తొలి విడతలో మూడు కిలోల బియ్యం, కిలో కందిపప్పు, అర కిలో ఆయిల్, 13 కోడి గుడ్లు, 2.5 లీటర్ల పాలు.. రెండో విడతలో రెండు కిలోల రాగి పిండి, కిలో అటుకులు, పావు కిలో బెల్లం, వేరుశనగ చిక్కీలు, ఎండు కర్జూరం, 2.5 లీటర్ల పాలు, 12 కోడిగుడ్లను అందజేయనున్నారని తెలిపారు. ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

> **సంతోషంగా ఉంది**
>
> 
>
> పేద గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్యం కోసం వైఎస్సార్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేయడం చాలా సంతోషకరం. కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.
>
> – సంజూశర్మ, మూలాపేట, నెల్లూరు

> **కిట్ల అందజేత బాగుంది**
>
> 
>
> అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పౌష్టికాహారాన్ని కిట్ల రూపంలో అందజేయడం చాలా ఆనందంగా ఉంది. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారు.
>
> – ప్రియాంక, పొర్లుకట్ట, నెల్లూరు

# ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం



వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

తోటపల్లిగూడూరు: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు – వాటి పరిష్కారంపై నరుకూరులోని ఓ కల్యాణ మండపంలో అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. నాలుగేళ్లలోనే 99 శాతం మేర హామీలను అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో విజయవంతంగా సాగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులు ఎంత మేర పరిష్కరించారో తెలుసుకునేందుకు గానూ సమావేశాన్ని నిర్వహించామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు సైడ్ డ్రెయిన్లు, తాగునీటి సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ, టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఎంపీపీ స్వర్ణలత, జెడ్పీటీసీ సభ్యులు ఎంబేటి శేషమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఇసనాక ర మేష్ రెడ్డి, మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, నేతలు కావలిరెడ్డి రవీంద్రరెడ్డి, టంగుటూరు పద్మనాభరెడ్డి, కావల్‌రెడ్డి రంగారెడ్డి, తిక్కవరపు సనత్ రెడ్డి, కాల్తిరెడ్డి సుబ్బారావు, మన్నెం చిరంజీవులుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో బీఎస్‌ఎన్‌ఎల్ 4జీ సేవలు

నెల్లూరు(మినీబైపాస్): బీఎస్‌ఎన్‌ఎల్ 4జీ సేవలను త్వరలో ప్రారంభించనున్నామని సంస్థ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పుగళేంది బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్‌ఎన్‌ఎల్ 2జీ, 3జీ సిమ్‌లు ఉన్న వినియోగదారులు ఉచితంగా మార్చుకోవచ్చని చెప్పారు. సమీపంలోని వినియోగదారుల సేవా కేంద్రం, ఫ్రాంచైజీ, రిటైలర్ లేదా డీఎస్ఏను సందర్శించి సిమ్‌ను మార్చుకోవాలని కోరారు.



సోలార్ ప్యానెల్స్ అమర్చిన భవనం, (ఇన్‌సెట్లో) సోలార్ ప్యానెల్స్

## బహుళ భవనం..

# సోలార్‌మయం

ఆధునిక ప్రపంచం సౌర విద్యుత్ శక్తిపైపు అడుగులు వేస్తోంది. సాధారణంగా పొలాలు, ఇంటి పైకప్పు, ఖాళీ ప్రదేశాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ప్యానెల్స్‌ను అమర్చడం చూస్తుంటాం. అయితే నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్ ప్రాంతంలో ఓ భవనానికి ముందు భాగం మొత్తం సోలార్ ప్యానెల్స్‌ను అమర్చారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు.

# ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేద్దాం

• డీఎంహెచ్‌ఓ పెంచలయ్య




ఐఎంఐ 5.0 పోస్టర్లను ఆవిష్కరించిన డీఎంహెచ్‌ఓ

నెల్లూరు(బారకాసు) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేద్దామని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య అధికారులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం పక్కనున్న జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో ఉన్న తన చాంబర్‌లో ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర ధనుష్(ఐఎంఐ) 5.0, నేషనల్ డీవార్మింగ్ డేలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ఈనెల 7 నుంచి 12వ తేదీ వరకు జిల్లాలో ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ 5.0లో జరిగే టీకాల కార్యక్రమంలో ఐదేళ్ల లోపు చిన్నారులు, గర్భిణులకు నిర్దేశిత టీకాలు వేసి వారికి రక్షణ కల్పించాలన్నారు. మీజుల్స్, రూబెల్లా వ్యాధులను నిర్మూలించాలని, హైరిస్క్ ఏరియాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం లక్ష్యాలను సాధించాలని సూచించారు. డ్రాప్ అవుట్స్, లెఫ్ట్‌అవుట్‌లు లేకుండా సంబంధిత శాఖల సమన్వయంతో ఐఎంఐ 5.0 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఈనెల 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ద్వారా 2 నుంచి 19 ఏళ్లలోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్న భోజనం తరువాత మిగించాలన్నారు. ఏడాది నుంచి రెండేళ్లలోపు వారికి సగం మాత్ర(200 ఎంజీ), రెండు నుంచి 19 ఏళ్ల లోపు వారికి ఒక మాత్ర(400 ఎంజీ) మోతాదులో మింగించాలన్నారు. అనంతరం ఐఎంఐ 5.0 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వైలెన్స్ వైద్యాధికారి డాక్టర్ భవాని, డీఐఓ డాక్టర్ సెలీనాకుమారి, డెమో శ్రీనివాసులు, వైద్యాధికారి డాక్టర్ సునీల్, ఎస్‌ఓ సహన, డీపీఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.










## సైకోకు దేహశుద్ధి



వెంకటేశ్వర్లు

కందుకూరు : మద్యం మత్తులో విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సైకోకు స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన పట్టణంలోని కాళిదాసువారి వీధిలో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. కొండముడుసుపాళేనికి చెందిన బద్దిపూడి వెంకటేశ్వర్లు పూటుగా మద్యం తాగి పార్కు రోడ్డులో తిరుగుతున్నాడు. అదే సమయంలో స్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్న ఓ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో భయపడిన సదరు విద్యార్థిని గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు గుమిగూడారు. దీంతో సైకో పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

## గ్రాప్లింగ్‌లో ఆత్మకూరు విద్యార్థుల ప్రతిభ



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

ఆత్మకూరు : అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ గ్రాప్లింగ్ రెజ్లింగ్‌లో ఆత్మకూరు విద్యార్థులు ప్రతిభ చూటారు. అండర్ 11, 13, 15 విభాగంలో టి.శేషు, కె.లోకేశ్, ఎస్.విమలేష్, మహమ్మద్, విజయ్, ఫజల్, ఎన్.భవదీప్ బంగారు పతకాలు సాధించారని, వీరు డిసెంబరులో విశాఖపట్నంలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా కోచ్ ప్రేమ్‌కుమార్ బుధవారం తెలిపారు.

# సాక్షి క్లాసిఫైడ్స్

## EDUCATION

### DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4471]

## REAL ESTATE

### BUILDING CONSTRUCTION

■కార్తికేయ కన్‌స్ట్రక్షన్స్ బిల్డర్స్ మెటీరియల్ కాంట్రాక్ట్ పద్ధతిలో ఇండివిద్యువల్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ కట్టించి ఇవ్వబడును. సంప్ర: 70759 14940, 79974 37997. [NA-7061]

### HOUSE FOR SALE

■నెల్లూరు నుండి 8km దూరంలో వైపాడు రోడ్డుకు ఇండిపెండెంట్ 1BHK 29,90,000 రేటుకు, ఇండిపెండెంట్ 2BHK 34,90,000కు అమ్మబడును. సెల్: 63004 37419. [NA-7063]

### LAND FOR SALE

■ధనలక్ష్మీపురం కాకుపల్లి సెంటర్ నుండి 2km దూరంలో 25 సెంట్లు భూమి అమ్మబడును. ఫామ్‌హౌస్‌కి అనుకూలం. వివరాలకు సంప్రదించండి: 70362 31356. [NA-7057]

■నెల్లూరు జిల్లా, కలువాయి మండలము చింతలాత్మకూరు, చీపినాపి గ్రామంలో వ్యవసాయానికి అనుకూలమైన 40 ఎకరముల పొలం అమ్మబడును. సెల్: 99852 45725. [NA-11274]

### PLOT FOR SALE

■నెల్లూరుహరనాథపురం,నాగసాయి మందిరం దగ్గర 36 అంకణముల తూర్పు ఫేసింగ్ ప్లాటు అమ్మకమునకు కలదు. అంకణం రేటు: 2,50,000/-. 7569223116, 98495 58484. [NA-187]

■నెల్లూరుకు 5 కి.మీ. దూరంలో ధనలక్ష్మీపురంలో NUDA Approved ప్లాట్ అంకణం 1,50,000/-. నరుకూరు సెంటర్ దగ్గరలో అంకణం 55 వేలకే ప్లాట్‌లు అమ్మబడును. సెల్: 62814 11178, 91214 52347. [NA-11272]

## SERVICES

### GOLDFINANCE

■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును.స్పాట్‌క్యాష్ ✆ 99121 05656 [B-379]

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2408]

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781997]

## WANTED

■Wanted Science Teacher to Teach upto 7th Class. Further Details Contact : 99897 60006. [NA-195]

■Wanted Staff to Teach MS ffice, Java, Tally, Spoken English, Tailoring, Beautician. Location: Nellore. Salary: 8k-12k. Cell : 91216 15056, 88863 35409. [N-1189585]

■Required Experienced Data Entry Operator with Php Software (M/F) - 1 No. for our software Company. Further Details Contact : 93462 39239. [N-1189749]

### పేరు మార్పు

శ్రీ డి హరికృష్ణ (పాతపేరు) తండ్రి : తిరుపాల్ రెడ్డి, వరకవిపూడి గ్రామం, తోటపల్లి గూడూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. 524311, ఆంధ్రప్రదేశ్. నా పేరును దాదె హరికృష్ణరెడ్డి (కొత్త పేరు) గా మార్చినట్లు ప్రకటించండి.

■Required Experienced Staff Nurse (F) - 1 No, Driver (M),Pharmacist (F/M) - 1 No, Receptionist (F) - 1 No. Further Details Contact : 93462 39239. [N-1189750]

■Wanted Female Telecallers for Banking Process, Nellore. Fixed Salary : 12,500 to 15,000. No Targets. Further Details Contact : 90147 41229 [N-1231176]

■ Wanted Male Marketing Incharge to Work in Master Minds Junior College who have Experience in Marketing will be Given Preferable. Location: Nellore, Qualification: Any Degree, Age: 25 to 45. Salary upto : 25k. Contact: 92487 33309 [G-4517]

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 86421. [M-1221477]

■MSME PCI లో పని చేయుటకు డిగ్రీ అర్హత, అనుభవం కలిగిన 28 సం॥ లోపు అభ్యర్థులు కావలెను. కంప్యూటర్ ఆపరేటర్ (స్త్రీ), OSD (పు), ఆఫీస్ అసిస్టెంట్ (స్త్రీ). 80997 72200. [N-785350]

■మా హాస్పిటల్ నందు పని చేయుటకు ఇద్దరు అబ్బాయిలు కావలెను. వయస్సు 25 సం॥ లోపు ఉండవలెను. అర్హత : 10th or Inter. జీతం: 9000/-. సంప్ర: 95059 90009. [N-785351]

■సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్, సూపర్‌వైజర్స్, గార్డ్‌లు, వార్డెన్స్ (M/F) మహాలక్ష్మీపురంలోకి 10th చదివిన వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. 90102 14397, 99510 72170. [N-785352]

■ఫెయిత్ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధుర స్వీట్స్ ఎదురువీధి, బృందావనం 2వ వీధి, నెల్లూరు. 92464 65433. [NA-5804]

■బ్యాంకు లోన్స్ ప్రాసెస్ నందు Tele Caller కావలెను. Married Female. టార్గెట్స్ లేవు. జీతం: 12000. ట్రంకు రోడ్డు, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి : 88658 02000. [NA-7055]

■కావలెను. హెల్పర్స్ (మగవారు) 10 no's కావలెను. శ్రీ దురా ఫుడ్స్, 3వ మైలు రోడ్డు, నవలాకుల గార్డెన్, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి : 95050 79107, 85550 54218. [NA-5204]

■అనుభవం కలిగిన మిషన్ ఆపరేటర్స్ కావలెను. శ్రీ దురా ఫుడ్స్, 3వ మైలు రోడ్డు, నవలాకుల గార్డెన్, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి. సెల్: 85550 54218. [NA-5206]

■సేల్స్‌మెన్స్ 5 no's కావలెను. మరియు APE గూడ్స్ ఆటో డ్రైవర్లు 4 no's (అనుభవం, లైసెన్సు కలవారు) కావలెను. శ్రీ దుర్గా ఫుడ్స్. వివరాలకు సంప్రదించండి: 95437 58005. [NA-5207]

■రిసెప్షనిస్ట్ కంప్యూటర్ ఆపరేటర్, సూపర్‌వైజర్స్,ఎలక్ట్రీషియన్, అకౌంట్స్, వంటమాస్టర్, సెక్యూరిటీ గార్డ్స్, హైదరాబాద్‌లో కేర్ టేకర్స్. 18k. Vasus జాబ్స్. నెల్లూరు. 90006 01173. [NA-10388]

■e-Bikes (Part time, Full time) Marketing Executive గా పని చేయుటకు కావలెను. Salary : 50k. Cont : ADMS, Gandhinagar, Vedayapalem. Nellore. Ph: 98493 60048. [NA-10887]

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221503]

■ మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో నెలకు 35,000/- వరకు సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్‌టైం) 100% ఎటువంటి ఫీజులు లేవు. సంప్ర : 99634 05343 [V-797254]

■ కొత్తగా స్థాపించిన మా కంపెనీ నందు పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. Qul: 10th to PG, P/T-8,000/-, F/T-12,500/- Ph: 9030176731, 9550719457 [G-1995]

■NGO సంస్థలో ఫీల్డ్ వర్క్ చేయటానికి ప్రతి మండలాల్లో మండల కోఆర్డినేటర్స్ కావలెను. సంప్రదించండి సెల్ నెం. 7780207908. [C-1191707]

■ ముత్తుకూరు స్రవంతి హోటల్ (AC)లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, సప్లయర్స్, రూమ్ బోయ్స్ కావలెను. మంచి జీతం + రూమ్ + ఫుడ్ కలదు. ఫోన్ : 83099 15445, 94903 19998 [V-6205]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము, హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, వార్డ్ బాయ్స్, భార్యాభర్తలు డ్రైవర్స్ కావలెను. ఫోన్ : 9391036931, 9246585901 [HA-11711]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18K. ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్ : 9848571888 [HA-473]

■ కష్టలేస్ని కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000 - 35000/- ఫ్రీ రూమ్ + భోజనం. HYD. Ph : 8919613984. [HA-477]

■మా సంస్థ నందు పని చేయుటకు Degree / MBA కలిగిన Experienced Marketng Managers (Male/Female), Accountant (Tally Must) & Tele Callers కావలెను. Salary : 15k to 40k. Cont : 91774 80029. [N-785277]

■మా హాస్పిటల్ నందు Reception మరియు Medical Shop లో పని చేయుటకు స్టాఫ్ (M/F) కావలెను. మాడరన్ స్కిన్ & కాస్మటాలజీ క్లినిక్, సాయిబాబా గుడి ప్రక్కన, సండే మార్కెట్ దగ్గర, నెల్లూరు.ఫోన్: 0861-2320628, 91824 91075. [NA-5803]

■నెల్లూరు జిల్లాలో మండలాల వారీగా Real Eastate & Agro Products మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్స్, Govt. Rtd People కావలెను. Salary + PF + Commission. Cont: 98858 44445. [NA-5800]

■లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. Qlf: Any Degree with Computer Knowledge. లేడీ కౌన్సిలర్ కావలెను. Qlf: Degree with Computer Knowledge&Communication Skills. Cont: Dr. S.Andal Bhaskar Lakshmi Fertility Centre,Near S2 Cinema Hall, Pogathota, Nellore. 99088 54316, 0861-2328914. [NA-2530]

### గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

# పైపులైన్లను ధ్వంసం చేసిన టీడీపీ నేత



పోలీస్‌స్టేషన్ వద్ద సోమిరెడ్డి హంగామా



టీడీపీ నేత తవ్విన గుంత వల్ల ధ్వంసమైన పైపులైన్

• కేసు నమోదు చేసిన పోలీసులు

వెంకటాచలం : మండలంలోని గుడ్లూరువారిపాళెం గ్రామంలో తాగునీరు సరఫరా చేసే పైపులైన్లను ధ్వంసం చేయడమే కాకుండా, అడ్డుకునేందుకు ప్రయత్నించిన గ్రామ ఇన్‌చార్జి కార్యదర్శి శ్రీనివాసరావును దుర్భాషలాడిన టీడీపీ నేత ఈపూరు సుబ్బారెడ్డిపై పోలీసులు మంగళవారం రాత్రి కేసు నమోదు చేశారు. గుడ్లూరువారిపాళెం మిక్స్‌డ్ కాలనీలో తాగునీటిని సరఫరా చేసే పైపులైన్లను ఎలాంటి అనుమతులు లేకుండా సుబ్బారెడ్డి ఇష్టారాజ్యంగా ధ్వంసం చేయించాడు. విషయం తెలుసుకున్న గ్రామ ఇన్‌చార్జి కార్యదర్శి శ్రీనివాసరావు అడ్డుకునే ప్రయత్నం చేయగా దుర్భాషలాడి విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**దిగజారి ప్రవర్తించిన సోమిరెడ్డి**

గుడ్లూరువారిపాళెంలో పంచాయతీ పైపులైన్లను ధ్వంసం చేయించి ఆస్తి నష్టం కలిగించిన ఈపూరు సుబ్బారెడ్డి చర్యలను సమర్థిస్తూ సోమిరెడ్డి మంగళవారం రాత్రి వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని నానా హంగామా సృష్టించాడు. పోలీసులపై ఇష్టారాజ్యంగా దుర్భాషలాడారు. పైపులైన్లను ధ్వంసం చేసిన ఫిర్యాదులో అరెస్ట్ చేశామని పోలీసులు చెబుతున్నా పట్టించుకోకుండా మీ అంతు చూస్తానంటూ రెచ్చిపోతూ మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ వద్దకు మంచాలు తెప్పించి తెల్లవారుజామున 3.30 గంటల వరకు అక్కడే నిద్రించి, అనంతరం వెళ్లిపోయాడు.

# మద్యం మత్తులో సోమిరెడ్డి వీరంగం

• వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య



మాట్లాడుతున్న వెంకటశేషయ్య

నెల్లూరు (దర్గామిట్ట) : టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెంకటాచలం పోలీస్‌స్టేషన్ వద్ద మద్యం మత్తులో వీరంగం సృష్టించారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య అన్నారు. నెల్లూరులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వెంకటాచలం పోలీస్‌స్టేషన్ వద్ద సోమిరెడ్డి నడవలేని స్థితిలో మంచంలో పడుకున్నాడని, ఒకానొక దశలో కారులో వాంతులు చేసుకున్నారన్నారు. ఎస్సైతో దుర్భాషలాడడం సోమిరెడ్డి రాజకీయ దుర్మార్గానికి నిదర్శనమన్నారు. గుడ్లూరువారిపాళెంలో ప్రభుత్వం ఇంటింటికీ తాగునీటి కుళాయిలు వేయిస్తుంటే టీడీపీ నేత సుబ్బారెడ్డి అధికారులు, సిబ్బందిపై దౌర్జన్యం చేశారని, దీనిపై పోలీసులు విచారణ చేస్తుంటే సోమిరెడ్డి అడ్డుకోవడం సరికాదన్నారు. సుబ్బారెడ్డికి ఓ హత్య కేసులో శిక్ష కూడా పడిందని, టీడీపీ హయాంలో పనికి ఆహార పథకం కింద రెండు వందల టన్నుల బియ్యాన్ని అక్రమంగా తరలించారన్నారు. సమావేశంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్, పార్టీ నేత తలమంచి సురేంద్రబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతుడు యలమంద

కోవూరు(విడవలూరు) : ఆర్టీసీ బస్సును బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఉమ్మడి గుంటూరు జిల్లా రేపల్లెకు చెందిన మాటూరి యలమంద(31) అనే వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన విడవలూరు మండలం దండిగుంట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరులోని ఓ ఫైనాన్స్ సంస్థలో యలమంద పనిచేస్తున్నాడు. ఈయనకు ఏడాది క్రితం మనీషాదేవితో వివాహమైంది. తన విధుల్లో భాగంగా బుధవారం ఓ ఫైనాన్స్ వసూలు నిమిత్తం బైక్‌పై వెళ్తుండగా విడవలూరు మండలం దండిగుంట గ్రామం వద్ద ఆర్టీసీ బస్సును వేగంగా ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన యలమందను 108లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పొదలకూరు నిమ్మధరలు (కిలో)

| | |
|---|---|
| పెద్దవి | : రూ.25 |
| సన్నవి | : రూ.15 |
| పండ్లు | : రూ.5 |









